పంట పొలాలపై ఏనుగులు బీభత్సం

కల్లూరు, జూలై 8, ప్రభాతవార్త
పులిచెర్ల మండలం పాతపేట పంచాయితీ పరిధిలో సోమవారం రాత్రి పంట పొలాలపై ఏనుగులు బీభత్సం సృష్టించి పంటలను నష్టపరిచాయి. గ్రామానికి చెందిన రైతు కడియాల సుబ్రహ్మణ్యం సాగుచేసిన మామిడి చెట్లు డ్రిప్పు పైపులను, విరిచి వేసి, బోరు మోటార్‌ను ధ్వంసం చేశాయి. ఈ ప్రాంతంలో గత నెలలగా ఏనుగులు పంట పొలాలపై దాడులు చేస్తూ తీవ్రంగా పంటలను నష్టపరుస్తున్నాయి. ఉన్నతాధికారులు ఏనుగులు దాడుల నుంచి పంటలు రక్షించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

తిరుపతి - చిత్తూరు

సిఫార్సులతో వచ్చి తోటిభక్తులను ఇబ్బంది పెడితే ఆధార్‌కార్డులు బ్లాక్

తిరుమల,జూలై 8ప్రభాతవార్తప్రతినిధి:

పలు ప్రాంతాల నుండి శ్రీవారి దర్శనానికి సిఫార్సు లేఖలతో తిరుమలకు వచ్చిన భక్తులు క్యూలైన్లలో విచారణ కార్యాలయాల వద్ద గదుల కోసం తోటి భక్తులతో గొడవపడినా, ఇబ్బంది పెట్టినా అలాంటి వారి ఆధార్‌కార్డులు బ్లాక్‌చేయడం జరుగుతుందని టిటిడి తీవ్రంగా స్పందిం చింది. మంగళవారం సాయంత్రం విజయవాడ భక్తులు,తిరుపతి భక్తుల మధ్య గదులకోసం సిఫార్సు లేఖలతో రావడం, ఎంబిసి గదుల కేటాయింపు కౌంటర్ క్యూలైన్లలో మాటా మాటా జరిగి గొడవకు దారితీయడం తెలిసిందే. దీనిపై టిటిడి అధికారులు తీవ్రంగా స్పందించారు. తిరుమల పుణ్యక్షేత్ర పవిత్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని టిటిడి విజ్ఞప్తి చేసింది. ఎంబిసి 34వద్ద కొందరుభక్తులు గదుల కోసం ఎదురుచూస్తుండగా విజయవాడకు రెందిన మునిశంకరయ్య, రవిప్రసాద్,తిరుపతికి చెందిన మోహనకృష్ణ మధ్య ఘర్షణ జరిగింది.

ట్యాంకర్‌ను ఢీకొట్టిన కారు

తల్లి, తనయుడు మృతి .. మరొకరికి పరిస్థితి విషమం

చంద్రగిరి, జూలై 8 ప్రభాతవార్త:
పాల ట్యాంకర్‌ను కారు ఢీ కొట్టిన ప్రమాదంలో తల్లి తనయుడు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా వున్నది. తిరుపతి జిల్లా చంద్రగిరి మండల పరిధిలోని తొండవాడ వద్ద మంగళవారం ముందు వెళుతున్న పాల ట్యాంకర్‌ను కారు ఢీకొట్టింది. విజయవాడకు చెందిన కోటేశ్వర్ రావు తన భార్య పద్మావతి, అక్క హేమలత, కుమారుడు జస్వంత్ సాయితో కలసి తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చారు. తిరుమల శ్రీవారి దర్శనం ముగించుకుని తమిళనాడులోని తిరువణ్ణామలై (అరుణాచలం) వెళుతుండగా తొండవాడ వద్ద ప్రమాదవశాత్తూ ముందు వెళుతున్న వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన కోటేశ్వర్ రావు భార్య పద్మావతి (38) అక్కడికక్కడే మృతి చెందినది. తీవ్రంగా గాయపడిన జస్వంత్ సాయిని ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. అదేవిధంగా హేమలత పరిస్థితి విషమంగా వున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం దెబ్బతినగా, డ్రైవింగ్ సీట్‌లో వున్న కోటేశ్వర్ రావుకు ఎయిర్ బెలూన్ ఓపెన్ కావడంతో ప్రమాదం నుండి సురక్షితంగా బయటపడ్డారు. కాగా కోటేశ్వర్ రావు విజయవాడలోని చిట్టినగర్, పెనుబాక వారి వీధికి చెందిన వారుగా గుర్తించారు. సమాచారం అందుకున్న ఇన్‌చార్జ్ సిఐ ఇమ్రాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

టెన్షన్...! టెన్షన్...!

- పోలీసు ఆంక్షలు అమలు సాధ్యమేనా!
- భారీగా తరలిరానున్న వైకాపా నాయకులు, కార్యకర్తలు
- చిత్తూరు, పూతలపట్టు, జిడినెల్లూరు, పలమనేరు నియోజకవర్గాల నుండి భారీగా వచ్చే అవకాశం
- అష్టదిగ్బంధనంలో బంగారుపాళ్యం - వైకాపా నాయకులకు పోలీసులు నోటీసులు

చిత్తూరు, జులై 8 ప్రభాతవార్త:
వైకాపా అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మామిడి రైతులను పరామర్శించడానికి బుధవారం బంగారుపాళ్యం మార్కెట్ యార్డు వస్తుం డటంతో స్థానికంగా టెన్షన్ వాతావరణం నెలకొంది. మామిడి రైతులను పరామర్శించడానికి వస్తున్న తమ పార్టీ అధినేత వైఎస్ జగన్‌ను ఎలాగైనా కలవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఓ వైపు సన్నాహాలు చేసు కొంటుండగా మరోవైపు వైఎస్ జగన్ పర్యటన వచ్చే జనసందోహంను ఎలా కట్టడి చేయాలనే విషయంపై పోలీసులు టెన్షన్ పడుతున్నారు. వైఎస్ జగన్ గత పర్యటనలను దృష్టిలో వుంచుకుని బంగారుపాళ్యం పర్యటనకు ఆంక్షలు విధించినట్లు పోలీసులు పేర్కొంటున్నప్పటికీ వైకాపా అధినేత వైఎస్ జగన్ రోడ్డెక్కితే వచ్చే జనసందోహం ఎలా వుంటుందో ఇప్పటికే ప్రత్యక్షంగా చూసిన పోలీసులకు ఈ పర్యటనలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొనకుండా చేయడానికి పక్కాగా ప్రయత్నాలు చేస్తున్నారు. వైకాపా అధినేత వైఎస్ జగన్ బంగారుపాళ్యం పర్యటనకు మొదట్లో హెలిప్యాడ్ ఏర్పాటుకు సైతం పోలీసులు అనుమతి ఇవ్వలేదు. అయితే వైఎస్ జగన్ బెంగళూరు నుండి రోడ్డు మార్గంలో బంగారుపాళ్యంకు రావడానికి సిద్ధం కావడంతో ఎట్టకేలకు ప్రభుత్వం హెలిప్యాడ్ ఏర్పాటుకు బంగారుపాళ్యం మామిడి మార్కెట్ యార్డుకు 2 కిమీ దూరంలో వున్న కొత్తపల్లి గ్రామ సమీపంలో అనుమతి ఇచ్చింది. ఈ హెలిప్యాడ్‌లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి స్వాగతం పలకడానికి కేవలం 30 మంది వైకాపా నాయకులను మాత్రమే అనుమతి ఇస్తామని, అలాగే మామిడి మార్కెట్ యార్డులో జరిగే రైతుల ముఖాముఖి కార్యక్రమంకు సైతం కేవలం 500 మంది రైతులను మాత్రమే అనుమతి ఇవ్వడం జరుగుతుందని ఎస్పీ మణికంఠ చందోలు స్పష్టం చేశారు. ఈ క్రమంలో మామిడి రైతులను పరామర్శించడానికి బంగారుపాళ్యం వస్తున్న తమ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలవడానికి పెద్ద ఎత్తున వైకాపా నాయకులు, కార్యకర్తలు సిద్ధం అవుతున్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటనలో బహిరంగ సభ, రోడ్‌షోలకు అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేసినప్పటికీ పెద్దసంఖ్యలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరైతే క్షేత్ర స్థాయిలో పోలీసుల ఆంక్షలు అమలు అయ్యే అవకాశం కన్పించడం లేదు. మరోవైపు మంగళవారం ఉదయం నుండే బంగారుపాళ్యంను పోలీసులు చుట్టుముట్టారు. వైఎస్ జగన్ పర్యటనకు హాజరయ్యే వైకాపా నాయకులు, కార్యకర్తలకు పోలీసులు నోటీసులు జారీ చేస్తున్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరు అయ్యే అవకాశం వుండటంతో ఓ వైపు పోలీసుల్లో టెన్షన్ నెలకొంది. ఇప్పటికే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటించే ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను పక్కాగా కంట్రోల్ చేయడానికి పోలీసులు బ్యారికేడ్లు సిద్ధం చేశారు. ఓ వైపు వైఎస్ జగన్ పర్యటనలో రోడ్‌షోలు, బహిరంగ సభలు లేదని పోలీసులు స్పష్టం చేసి కేవలం హెలిప్యాడ్‌లో 30 మంది, మామిడి రైతుల ముఖాముఖి కార్యక్రమానికి 500 మంది రైతులకు మాత్రమే అనుమతి వుంటుందని పేర్కొన్నప్పటికీ క్షేత్ర స్థాయిలో పరిస్థితి ఏమిటనే విషయం బుధవారం స్పష్టం కానుంది.

కుప్పం వైకాపా నేతలకు పోలీసులచే నోటీసులు

కుప్పం, జూలై 8 ప్రభాతవార్త
కుప్పం నియోజకవర్గంలో ఉన్న వైకాపా నేతలకు పోలీసు అధికారులు నోటీసులు జారీ చేశారు. బుధవారం బంగారుపాళ్యం వద్ద మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మామిడి రైతులకు పరామర్శించనున్న నేపథ్యంలో కేవలం 500మందికి మాత్రమే జిల్లా ఎస్పీ అనుమతులు మంజూరు చేశారని కుప్పం డిఎస్పీ పార్థసారథి ప్రకటనలో తెలిపారు. అక్కడ వైకాపా కార్యకర్తలు ఎక్కువమంది చేరితే ఏదేని అనుకోని సంఘటనలు జరిగే అవకాశం ఉందన్నారు. కనుక కుప్పం సబ్ డివిజన్ పరిధిలో ఉన్న వైకాపా కార్యకర్తలు, నాయకులు అక్కడకు వెళ్లరాదని అక్కడ స్థలం కూడా సరిపోదన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు సమస్యను అర్థం చేసుకుని పోలీసు వారికి సహకరించాలని ఒకవేళ అలా కాదని అక్కడకు వెళ్లి ఏదేని అనుకోని సంఘటనలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ పేర్కొన్నారు.

పక్కా భద్రతా ఏర్పాట్లు

- జన సమీకరణ జరిగితే కఠిన చర్యలు
- అనంతపురం రేంజి డిఐజి షేముషి బాజ్‌పేయ్

చిత్తూరు, జులై 8 ప్రభాతవార్త:

మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బంగారుపాళ్యం మామిడి రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడానికి బుధవారం వస్తున్న నేపథ్యంలో ఇతర జిల్లాల్లో గతంలో జరిగిన శాంతిభద్రతల సమస్య ఇక్కడ మళ్ళీ పునరావృతం కాకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టామని అనంతపురం రేంజీ డిఐజి షేముషి బాజ్‌పేయ్ అన్నారు. హెలిపాడ్ వద్ద 30 మంది నేతలకు మాత్రమే అనుమతి వుంటుందని, మామిడి యార్డులో 500 మంది రైతులకు మాత్రమే అనుమతి వుందన్నారు. యార్డు సమీపంలో స్కూళ్ళు, పెట్రోల్ బంకులు వున్న కారణంగా ఎలాంటి భద్రతలోపం లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బుధవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మాత్రమే ఈ అనుమతి వర్తిస్తుందని ఆమె స్పష్టం చేశారు. అనుమతికి మించి జన సమీకరణ జరిగితే రైతులు, సాధారణ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, నిర్వాహకులు పోలీసులు ఇచ్చిన అనుమతికి లోబడి కార్యక్రమంను నిర్వహించుకోవాలన్నారు. ఈ షరతులు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ ముఖాముఖి కార్యక్రమం సందర్భంగా డ్రోన్ కెమెరాలు, సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీసులు 500 మందికి అనుమతి ఇచ్చినా నిర్వాహకులు 25 వేల మందిని సమీకరించడానికి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం వుందన్నారు. ఈ విషయంపై ఇప్పటికే 377 మందికి నోటీసులు జారీ చేయగా అందులో 55 మంది మీద పలు కేసులు వున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. బంగారుపాళ్యం పరిసర ప్రాంతాల్లో సిసి కెమెరాల ద్వారా కచ్చితమైన నిఘా కొనసాగుతుందని, మండలానికి వచ్చే ప్రతి వాహనం, ప్రతి వ్యక్తిపై నిఘా వుంటుందన్నారు.

పండ్లతోట పెంపకం.. ప్రభుత్వం ప్రోత్సాహం

తిరుపతిరూరల్, జూలై 8 ప్రభాతవార్త:
పండ్ల తోటల పెంపకం చేస్తున్న సన్నకారు రైతులను ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం తిరుపతిరూరల్ మండలం దుర్గసముద్రంలో ఉపాధిహామీ పథకం కింద కొబ్బరి చెట్లు నాటే కార్యక్రమానికి కలెక్టర్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 5ఎకరాలు లోపు ఉన్న ఎస్సీ,ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు ఈ పథకానికి అర్హులని తెలిపారు. జిల్లాలో 500 ఎకరాలలో కొబ్బరి చెట్లు నాటడమే లక్ష్యంగా చేసుకుని నాటడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈపథకం కింద ఒకే రకమైన పంటల పెంపకం కాకుండా రైతులకు నచ్చిన విధంగా వివిధ రకాల పండ్ల తోటల పెంపకం చేపడుతున్నామని తెలిపారు. పండ్ల తోటల పెంపకానికి నిర్వహణా ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. అనంతరం రైతు పొలంలో సమీపంలో చేపట్టిన పశువుల నోటి తొట్టెను పరిశీలించి, వేసవికాలంలో పశువులకు దాహం తీర్చేందుకు చాలా ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి శ్రీనివాసప్రసాద్, తిరుపతిరూరల్ తహశీల్దార్ రామాంజులనాయక్, ఎంపిడిఓ రామచంద్ర, టిడిపి నాయకులు మునిశేఖర్, వార్తాల శివా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో

రామచంద్రాపురం, జూలై 8 ప్రభాతవార్త ః
భూమిలో నాటిని ప్రతి మొక్కలను సంరక్షించి మహా వృక్షాలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. మంగళవారం ప్రాణయోగక్రమంలో వృక్షా రోహణం 2025 కార్యక్రమంలో భాగంగా సమీప అటవీ ప్రాంతంలో ఆశ్రమ వ్యవస్థాపకులు కైలాస గురూజీతో కలిసి మొక్కలు నాటారు. ఆశ్రమం చేరుకున్న కలెక్టర్‌కు ఆశ్రమ నిర్వాహకులు వేద మంత్రోచ్చారణల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆశ్రమంలో పరిశుభ్రత పచ్చదనాన్ని భక్తుల వసతి భవనాలు, గోశాలలను పరిశీలించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ పచ్చదనాన్ని పెంపొందించడం కోసం కృషి చేస్తే పర్యావరణ పరిరక్షణ సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ, ఐఆర్ఎస్ అధికారిని పాయల్ గుప్తా, డాక్టర్ సత్యనారాయణ రాజు, ఎంపీడీవో ఇందిరమ్మ, డీటీ అన్వర్ భాష, ఏపీవో సుజాత, ఏవో మమత, వీఆర్వో రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

హనుమంత వాహనంపై కోదండరాముడు

తవణంపల్లి, జులై 8 ప్రభాతవార్త:

మండలంలోని టి.పుత్తూరు గ్రామంలో వెలసిన శ్రీకోదండ రామస్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం సీతా సమేతుడైన కోదండరాముడు హనుమంత వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చాడు. ఆలయంలో ఈ నెల 5వ తేదీ నుండి స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న విషయం విదితమే. ఇందులో భాగంగా మంగళవారం రాత్రి స్వామి వారికి తనకు ఇష్టమైన హనుమంత వాహనం సేవను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకృష్ణమాచార్య వగైరా, విష్ణుబ్రహ్మణ వగైరా, తవణంపల్లి కన్నప్పచ్చారి తదితరులు ఉభయధారులుగా వ్యవహరించారు. ఈ మేరకు వారు వరుస ఉభయం తీసుకురాగా అర్చకులు స్వామి వారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను హనుమంత వాహనంపై వుంచి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఇదిలా వుండగా టి.పుత్తూరుకు చెందిన కె.లోకనాథరెడ్డి ఉదయం తిరుమంజనం, సి.కృష్ణమనాయుడు కుటుంబీకులు పాలాభిషేకం, కె.పరందామరెడ్డి అండ్ సన్స్ ఉభయదారులుగా సాయంత్రం ఉంజల్ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పి.సిద్ధేశ్వరరెడ్డి, ఉత్సవ ఉభయదారులు, పరిసర గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో భక్తి శ్రద్ధలతో

రొట్టెల పండగ సంబరాలు

శ్రీకాళహస్తి,జూలై 8 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని పానగల్‌లో స్వర్ణముఖి తీరాన వెలసిన హజ్రత్ జులేపీర్‌షావలిఅ ల్లాహ్ వారి దర్గా వద్ద మొహరం పండగ సందర్భంగా షహాదత్ అయిన మూడవ రోజు నిర్వహించే జియారత్ సందర్భంగా రొట్టెల పండగను నిర్వహించటం ఆనవా యితి.ఈ నేపథ్యంలో గత కొన్ని సంవత్సరాలుగా నెల్లూరులోని బారాషాహీ దర్గా వద్ద నిర్వహించే రితిలో రొట్టెలను వదలటం తీసుకొవటం జరుగుతుంది. స్వర్ణముఖి నదిలో స్వచ్ఛమైన నీరు ఉన్నపుడు అక్కడ నిర్వహించే వారు. కానీ అక్కడ అంతా మురికి నీరు ఉండటంతో దర్గా ఆవరణలోనే కృత్రిక చలమను ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ భక్తి శ్రద్ధలతో రొట్టెలను ఇవ్వటం తీసుకోవటం జరుగుతుంది. భక్తులు తమ కొర్కెలకు అనుగుణంగా హజ్రత్ హసన్,హుసేన్‌లను తలచుకుంటూ నిర్వహిస్తున్నారు. కొందరు చదువులు బాగా రావాలని, మరి కొందరు ఆరోగ్యంగా ఉండాలని,ఇంకొందరు తమకు సంతానం కలగాలని, మరి కొందరు తాము ఎంత ప్రయత్నించినా ఉద్యోగం రావటం లేదని మొక్కుకుంటూ తమ మొక్కులు సత్ఫలితాలనిస్తే మరో సంవత్సరం వారు వదిలే రొట్టెలను మరొకరు తీసుకుంటున్నారు.ఈ నేపథ్యంలో దర్గా నిర్వాహకులు సయ్యద్ ఆహమ్మద్,బాబాఫరీద్‌ల సారధ్యంలో కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. మండళవారం సాయంత్రం దర్గా వద్ద జెండా ఊరేగింపు జరిపారు. తరువాత జులేపీర్‌షావలి అల్లాహ్ దర్గాలో ఫాతేహా ఆచరించి రొట్టెలను ఇవ్వటం తీసుకోవటం నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన వారు నెల్లూరుకు వెళ్ళలేని వారు ఇక్కడ ఆచరించారు. దర్గా నిర్వాహాకులు సహాపంక్తి బోజనాలు ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాల్లో నిర్వాహాకులతోపాటు ఉరుసు కమిటి అధ్యక్షుడు వి.నాగేశ్వరరావు, న్యాయవాదులు గుమ్మళ్ళ రాజేశ్వరరావు,గరికపాటి రమేష్‌బాబు,జమ్రుద్‌బాషా, కె.ఉదయభాస్కర్,మహమ్మద్ అన్సర్ యాకూబ్, బాబాజాన్,షాహీ, అమీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవానికి విద్య, వైద్యం అందించిన వైఎస్ఆర్

మాజీ మంత్రి ఆర్.కె.రోజా

పుత్తూరు, జూలై 8 ప్రభాతవార్త :

రాష్ట్రంలోని ప్రతి పేదవానికి విద్య, వైద్యం ఉచితంగా అందించిన మహామనిషి దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి అని మాజీ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. మంగళవారం చెన్నైలోని టెక్ టవర్‌లో వైసిపి ఐటి విభాగం ఆధ్వర్యంలో జరిగిన వైఎస్సార్ 76వ జయంతి కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. రాష్ట్రంలో మొదటి సారిగి ఫీజు రీఎంబర్స్‌మెంట్ ద్వారా పేదలకు ఉచితంగా ఉన్నత విద్య, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం అందించిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందని తెలిపారు. రైతులకు రుణ మాఫీ చేసి ఉచిత విద్యుత్ ఇచ్చి ఆదుకున్నారన్నారు అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో వైసిపి సేవాదళ్ అధ్యక్షుడు హుస్సేన్, ఎపి ఐటి విభాగం అధ్యక్షుడు సునీల్, సేవాదళ్ నాయకులు శరత్, సూర్య, క్రితి, రెడ్డి శేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా నాయకుడు వైఎస్ఆర్

మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

కల్లూరు, జూలై 8, ప్రభాతవార్త
ప్రజల మన్ననలు పొందిన ప్రజా నాయకుడు దివంగత మాజీ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరులో మంగళవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు, వల్లివేడు పృథ్వి రెడ్డి, ఎంపీపీ సురేందర్ నాథ్ రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షులు నాదముని రెడ్డి, సర్పంచులు గిరిధర్ రెడ్డి, నటరాజ వైసీపీ నాయకులు రాయల్ మోహన్, ఎన్ ఎస్ రెడ్డి ప్రకాష్, ముప్వల నరసింహులు శెట్టి, మురవత్ భాష, మునీర్ ఖాన్,నాగిరెడ్డి, ఆనందనాయుడు,రాజమూర్తి, నిరంజన్‌రెడ్డి, షౌకత్, గోవిందరెడ్డిలు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ది కోసమే... జగన్ రెడ్డి చిత్తూరు పర్యటన

ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్

పుత్తూరు, జూలై 8 ప్రభాతవార్త :

కేవలం రాజకీయ లబ్ది కోసమే వైసిపి అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహనరెడ్డి చిత్తూరు జిల్లాకు వస్తున్నారని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ అన్నారు. సుపరిపాలన - తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం నగరి మునిసిపా లిటీలోని కాకవేడు, పుత్తూరు రూరల్ మండలం కెబిఆర్ పురం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి రైతుల సమస్యల తెలుసుకునేందుకు జిల్లాలోని బంగారుపాలెంకు వస్తున్న జగన్ రెడ్డి అయిదేళ్లు అధికారంలో వున్నపుడు మామిడి రైతుల సంక్షేమానికి ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. లేని అలజడి సృష్టించి రైతులను ఇబ్బందులు పెట్టి రాజకీయ లబ్ది పొందడం కోసం వస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పురాతన మండపాలు పరిరక్షణ!

అలిపిరి "విడిదిమండపం" మరమ్మతులకు అనుమతి

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:
తిరుమలతోబాటు తిరుపతిలోనూ పురాతన మండపాలను పరిరక్షించే దిశగా చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ ప్రణాళికలకు చారిత్రక ప్రాముఖ్యత కూడా సంతరించుకోవడంతో వీటిని బలోపేతం చేయాలని నిర్ణయానికి వచ్చారు. ఇందుకు పురావస్తుశాఖ అధికారుల సూచనలు,సలహాలు తీసుకుని అలిపిరి పాదాలమండపం వెళ్ళే మార్గంలోని 'భక్తుల విడివి మండపం" పూర్తిస్థాయిలో కనుమరుగు కాకుండా ,కూల్చకుండా భక్తుల సౌకర్యార్థం మరమ్మతులు చేపట్టేందుకు టిటిడి అధికారులు సిద్ధమయ్యారు. ఇప్పుడు ఈ విడిది మండపం కూలేందుకు సిద్ధంగా ఉందని దాన్ని మరమ్మతులు చేయాలని టిటిడి అధికారులు నిర్ణయించారు. దీనిపై పురావస్తుశాఖ అధికారలుకు రాసిన లేఖలో కూల్చకుండా మరమ్మతులు చేసుకుంటే మంచిదని అనుమతివచ్చింది. ప్రస్తుతం అలిపిరి వద్ద ఉన్న భక్తుల విడిది మండపం మరమ్మతులు చేపట్టే దిశగా టిటిడి అడుగులేస్తోంది. బ్రిటీష్ వాళ్ళు, రాజులు, సామంతరాజుల పాలనలో పురాతన మండపాలను అప్పటి రాజరిక పాలనకు నిదర్శనంగా నిర్మించారనేది ఇప్పటికీ శాసనాలద్వారా తెలుస్తోంది. తిరుమల,తిరుపతితోబాటు ఉమ్మడి చిత్తూరుజిల్లాలో అనేక ప్రాంతాల్లో పురాతన మండపాలు, ఆలయాలు ఉన్నాయి. నేటికీ ఇవన్నీ చెక్కుచెదరకుండా ఉండటం విశేషం. వీటిల్లో కొన్ని నిర్వహణలేక పాడుబడిపోవడం, ఉన్నవాటిని పరిరక్షించుకునే చర్యలు చేపట్టకపోవడం వంటివి తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అలిపిరి కాలినడక మార్గంలో ఉన్న పురాతన భక్తుల విడివి మండపం పరిరక్షణ చర్యలు తీసుకుంటున్నారు. కొన్ని వందల సంవత్సరాల క్రిందటి నాటినుండి అలిపిరి పాదాలమండపం తిరుమలకు నడచివచ్చేభక్తులకు ప్రధాన ప్రాంతం,. ఇక్కడ పురాతన కట్టడాలు ఉన్నాయి. భక్తులు సుదూరప్రాంతాల నుండి తిరుమలకు కాలినడకన చేరుకునే రోజుల్లో ఈ మండపంలో సేదదీరి ఆ తరువాత తిరుమల ఆలయానికి చేరుకునేవారని శాసనాలు ద్వారా తెలుస్తోంది. నడకమార్గంలో భక్తులు తరచూ ఈ విడిది మండపాన్ని సందర్శించి సేదదీరేవారు. విడిదిమండపం యొక్క చారిత్రక ప్రాముఖ్యను దృష్టిలో ఉంచుకుని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. పురాతన మండపాలు, పురాతన కట్టడాలను పరిరక్షించుకునే దిశగా పునరుద్ధరణ పనులు చేపట్టాలని శ్రీవారిభక్తుడు,తిరుపతికి చెందిన పి.నవీన్‌కుమార్‌రెడ్డి కూడా టిటిడికి విజ్ఞప్తి చేశారు. అలిపిరి పాదాలమండపం వద్ద 400 సంవత్సరాల క్రిందట శ్రీకృష్ణదేవరాయలు కాలంనాటి విడిది మండపం పురాతనమైనది కావడం, కూలిపోవడానికి ఉండటంతో ప్రమాదకరంగా మారింది. దీన్ని పురావస్తుశాఖ పరిశీలించి మండపం మరమ్మతులకు అనుమతించడం శుభపరిణామంగా శ్రీవారి భక్తులు చెబుతున్నారు.

తవణంపల్లెలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

తవణంపల్లె, జూలై 8 ప్రభాతవార్త: దివంగత సీఎం వైఎస్. రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి వేడుకలను మంగళవారం మండలంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం తవణంపల్లె, అరగొండ, ఎగువ తడకర తదితర గ్రామాలలో ఈవేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు అరగొండ కొత్తబస్టాండులోని వైఎస్సార్ విగ్రహానికి స్థానిక వైకాపా నాయకులు కిషోర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మండల కేంద్రం తవణంపల్లె, ఎగువ తడకర తదితర ప్రాంతాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు మండల వైకాపా అధ్యక్షుడు సిద్దంపల్లె హరిరెడ్డి, ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో వైకాపా మండల జడ్పీటీసీ భారతి మధుకుమార్, పార్థసారధిరెడ్డి, సరకల్లు హరిరెడ్డి, గాంధీబాబు, పట్నం బాబు రెడ్డి,డేవిడ్,మాధవరంరవిరెడ్డి,లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకంలో పళ్ళమొక్కలు పెంపకానికి చర్యలు

పెద్దపంజాణి జూలై8 ప్రభాతవార్త: ఉపాధిహామీ పథకంలో భాగంగా పళ్ళ మెక్కల పెంపకాన్ని మండలం పరిధిలో చర్యలు చేపడుతున్నట్లు డిప్యూటీ ఎంపిడిఓ శారదాదేవి తెలిపారు.మంగళవారం వీరప్పల్లిలో ఉపాధిహామీ పథకంలో మంజూరైన కొబ్బరి మెక్కలు పెంపకానికి సంబంధించిన కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ పార్వతమ్మ,ఎంపిటిసి కెలవాతి సుబ్రమణ్యంతో కలసి వారు ప్రారంభించారు. ఆమె మాటాడుతూ మండలంలో 62మంది రైతులకు108 ఎకరాల్లో వివిధ పళ్ళ మెక్కలు సాగుచేసుకునేందుకు పళ్ళ మెక్కలు మంజూరు చేశామన్నారు.మంగళవారం 34మంది రైతుల పొలాల్లో 57 ఎకరాల్లో మెక్కలు నాటడం జరిగిందని మిగతా రైతుల పొలల్లోకూడా నెలాకులోగా పూర్తిచేస్తా మన్నారు. కార్యక్రమంలో ఏపీఓ మురగేషన్,జెఈ సుబ్రమణ్యం,టిఏలు సత్యణారాయణ, జయచంద్ర, ఎఫ్ఏలు భార్గవి, జయప్రద,దేశం నేతలు ఆదినారాయణ, హరినాథ్, మనోహర్, గంగిరెడ్డి, మల్లికార్జున,రమణపాల్గొన్నారు.

ఘనంగా స్వర్గీయ వైఎస్ఆర్ జయంతి వేడుకలు

చిత్తూరురూరల్, జులై 8 ప్రభాతవార్త: చిత్తూరు పట్టణం, సంతపేట కూడలి నందు దివంగత నేత స్వర్గీయ వైఎస్ రాజశేఖరెడ్డి జయంతి వేడుకలను మంగళవారం రాష్ట్ర మొదలియార్ విభాగం అధ్యక్షులు జ్ఞానజగదీష్ ఆద్వర్యంలో వైకాపా నాయకులు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న వైఎస్ఆర్సీపి సమన్వయకర్త ఎంసి విజయానందరెడ్డి ముందుగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి, పేదలకు అన్నదానం చేసారు. మాజీ చుడా చైర్మెన్ పురుషోత్తంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ రాజారెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

శ్రీసత్యసాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

చిత్తూరురూరల్, జులై 8 ప్రభాతవార్త: శ్రీసత్యసాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర పుట్టపర్తి దివ్య క్షేత్రం నుంచి ప్రారంభమై చిత్తూరు జిల్లాలో రెండు రోజుల పర్యటన జరుగుతుందని శ్రీసత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు మధుసూదనం తెలిపారు. జులై 14న ఉదయం ఈ రథయాత్ర పెనుమూరు నుంచి ప్రారంభమై ఉగ్రాణంపల్లి, సాతంబాకం, కలవగుంట, మురకంబట్టు మీదుగా సాగుతూ చిత్తూరు నగరంలో కట్టమంచి,సంతపేట, పిసిఆర్ సర్కిల్, ఉషానగర్ కాలనీ, బివి రెడ్డి కాలనీ, ఎంఎస్ఆర్ సర్కిల్, గిరింపేట మందిరంకు చేరుకొంటుందని, అనంతరం కాజూరు, బంగారు పాళ్యం మీదుగా కుప్పం చేరుకొని రాత్రి అక్కడే బస చేస్తారన్నారు. తదుపరి 15వ తేది కుప్పం నుంచి ప్రారంభమై వికోట, బైరెడ్డిపల్లి, పలమనేరు, చౌడేపల్లి, పుంగనూరు మీదుగా మదనపల్లి చేరుకొంటుందన్నారు. దీనికి సంబంధించిన మందిరంలో ప్రేమ ప్రవాహిని కరపత్రాలు, రథయాత్ర పోస్టర్‌కు పూజలు నిర్వహించి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సేవాసంస్థల జిల్లా అధ్యక్షులు మధుసూదనంతో పాటు సమన్వయకర్తలు దేవరాజ, శివప్రకాష్, శ్రీనివాసన్, సాయిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలకు జగన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

– చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత డిమాండ్

చిత్తూరురూరల్, జులై 8 ప్రభాతవార్త: జగన్‌రెడ్డి అండతోనే ప్రసన్నకుమార్‌రెడ్డిలాంటి వ్యక్తులు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడు తున్నారనీ, కూటమి ప్రభుత్వంలో ఇటువంటి క్రూర మృగాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొం టుందని చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత హెచ్చరించారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ వైసిపి నేతలు హేయమైన వ్యాఖ్యలతో అసభ్య పదజాలంలో మహిళలను రోజుకో విధంగా అవమానిస్తున్నారనీ, మహిళా శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైసిపి నేత, మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేసి వ్యాఖ్యలు వైసిపి దిగజారుడుతనానికి పరాకాష్ట అని, అశ్లీలపదజాలాన్ని ఖండించడానికి కూడా జగన్‌రెడ్డ ముందుకు రాకపోవడం మహిళలను అవమానించడేమని పేర్కొన్నారు. మహిళల ఆత్మగౌరవవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వైసిపి నేతలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని, మహిళా లోకాన్ని కించపరిచే వారిని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని హెచ్చరించారు.

హామీల అమలు ఘనత సిఎం చంద్రబాబుదే

– ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, జూలై 8 ప్రభాతవార్త ఎన్నికల సమయం లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత సిఎం చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ప్రభుత్వ విప్, కడ పొలిటికల్ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా కుప్పం మున్సిపల్ పరిధి 161,162వార్డుల్లో ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. కుప్పంలో ఏడాది కాలంలోనే సిఎం చంద్రబాబునాయుడు వెయ్యి కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. త్వరలోనే పట్టణంలో అభివృద్ధి పనులు ఊపందుకుంటా యన్నారు. అర్హులకు పె ంచిన పెన్షన్లు, తల్లికి వందనం, రైతులకు అన్నదాత సుఖీభవ వంటి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సుసౌకర్యం సైతం కల్పించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్,మాజీ మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, ప్రధాన కార్యదర్శి ఆర్ముగం, క్లస్టర్ ఇన్‌చార్జ్ సోమశేఖర్, కో క్లస్టర్ ఇన్‌చార్జ్‌తిరుమగళ్, నేతలు డా॥ వెంకటేష్, జయరాంనాయుడు, నాను, హర్షధర్మతేజ, సురేష్, మహిళా అధ్యక్షురాలు శారదమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే సమస్యలపై డిఆర్ఎంకు వినతి

కుప్పంరూరల్, జూలై 8 ప్రభాతవార్త

కుప్పం ప్రాంత రైల్వే సమస్యలపై దక్షిణ పశ్చిమ రైల్వే డివిజన్ మేనేజర్ చైతన్యకృష్ణను కలసి బిజెపి నేతలు వినతిపత్రం అందించారు. బెంగళూరు నుంచి కుప్పం వరకు పుష్‌పుల్ రైలు అదనపు ట్రిప్ నడపంతో పాటు కుప్పం మీదుగా విజయవాడ– బెంగళూరు మధ్య వందేభారత్ రైలు ఏర్పాటుచేయాలని కోరినట్లు కుప్పం బిజెపి ఇన్‌చార్జ్ తులసినాథ్ తెలిపారు. స్టాపింగ్ కేటాయించడంతో పాటు బెంగళూరు – వైజాగ్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు రోజూ నడిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బిజెపి నేతలు వడివేలు, శ్రీధర్ పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు

కుప్పం, జూలై 8 ప్రభాతవార్త దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి వేడుకలను కుప్పంలో వైకాపా శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండు వద్దగల వైఎస్ఆర్ విగ్రహానికి ఎమ్మెల్సీ, వైకాపా ఇన్‌చార్జ్ భరత్ పూలమాలలు వేసి ఘన నివా ళులు అర్పించారు. దివంగత వైఎస్ఆర్ పేదల హృద యాల్లో కొలువైన ప్రజాహృదయనేత అని కొనియాడారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు మరువన్నారు. కార్యక్రమాల్లో మండల కన్వీ నర్ హెచ్ఎం మురుగేష్, మున్సిపల్ కౌన్సిలర్లు హఫీజ్, మోహన్‌రాం, విజయ్, మునిరాజు, సర్పంచ్ రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

వైకాపా సస్పెన్షన్ నేతలచే : దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా వైకాపా సస్పెన్షన్ నేతలు సైతం కుప్పంలో దివంగత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా శాంతిపురం జడ్పీటిసి శ్రీనివాసులు మాట్లాడుతూ తమకు వైఎస్ కుటుంబం అంటే ఎంతో అభిమానం అని వారి ద్వారా ఎన్నో కుటుంబాలు బాగుపడ్డాయన్నారు. కార్యక్రమాల్లో నేతలు వసనాడు మురళి, చీలేపల్లి రవి, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

శాంతిపురం : దివంగత సిఎం వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి జయంతిని శాంతిపురంలో వైకాపా నేతలు ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్ఆర్ విగ్రహంకు ఎమ్మెల్సీ భరత్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దివంగత వైఎస్ అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎవి జయరాం, నేతలు కోదండరెడ్డి, దండపాణి, చెంగప్ప, పట్టాభి, చలపతి, కృష్ణమూర్తి పాల్గొన్నారు. అలాగే రాళ్లబూదుగూరు, ఇతర గ్రామాల్లో వైఎస్ చిత్రపటాలకు ఆ పార్టీ నేతలు పూజలు చేసి నివాళులు అర్పించారు.

ఉపాధిహామి పథకంతో పండ్ల తోటల సాగుకు ప్రభుత్వ సహకారం

వెదురుకుప్పం, జూలై 8 ప్రభాతవార్త : ఉపాధిహామి పథకం ద్వారా పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల మాజీ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మోహన్ మురళి పేర్కొన్నారు. మండలంలోని మొండివెంగనపల్లెలో జిల్లా నీటి యాజమాన్య సంఘం సంస్థ ఆధ్వర్యంలో పండ్ల మొక్కల నాటే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండ్ల తోటలు సాగు చేసే రైతులకు రాయితీతో మొక్కలు, పెట్టుబడి వ్యయం ఉపాధి పథకం ద్వారా అందజేయడం జరుగుతుందని రైతులు ఉపయోగించుకోవలన్నారు. కార్యక్రమంలో ఉపాధిహామి పథకం అధికారి మునిరత్నం, క్షేత్రసహాయకులు చంద్ర రెడ్డి, టిడిపి మహిళా మండల అధ్యక్షురాలు లక్ష్మీ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, హరినాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

వెదురుకుప్పం, జూలై 8 ప్రభాతవార్త : దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను వైకాపా నాయకులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వెదురుకుప్పం, జక్కదొన, గంటావారిపల్లె, పాతగుంట, పచ్చికాపల్లం, దేవళంపేటలలోగల వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. మండల వైకాపా అధ్యక్షులు కామసాని పద్మనాభ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల గుండెల్లో చరగనిముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు రాజశేఖర్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బండి నాగరాణి, జడ్పీటీసి సభ్యులు చలం పాళ్యం సుకుమార్, మండల పార్టీ ఉపాధ్యక్షులు రామయ్య,మాజీ ఎంపిపి పురుషోత్తం, నాయకులు బట్టే సుబ్రమణ్యం, గోవర్ధన్ రెడ్డి, బొజ్జా రెడ్డి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పచ్చికాపల్లం వాసి మృతి

వెదురుకుప్పం,జూలై 8 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో పచ్చికాపల్లంకు చెందిన సుబ్రమణ్యం ఆచ్చారి మృతి చెందిన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని పచ్చికాపల్లంకు చెందిన సుబ్రమణ్యం ఆచ్చారి(50) పచ్చికాపల్లం నుంచి తిరుపతికి వెళ్ళతూ గంగిరెడ్డిపల్లె సమీపంలో మలుపు వద్ద ద్విచక్ర వాహనం వేగం అదుపుతప్పి బోల్తా పడి తీవ్ర గాయాలైనట్లు చెప్పారు.గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించి చికిత్స నిమిత్తం తిరుపతి రూయా ఆసుప్రతికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లుచెప్పారు.సమాచారంతెలిసిపచ్చికాపల్లంలోవిషాదచాయలుఅలుముకున్నాయి

రైతన్నల సమస్యలకు పరిష్కారం చూపిస్తున్న తాసిల్దార్

పూతలపట్టు, జూలై 8 ప్రభాతవార్త పూతలపట్టు మండల తాసిల్దార్ రమేష్ తన కార్యాలయానికి వచ్చిన రైతుల సమస్యలను ఓపికగా వారు చెప్పే సమస్యను వింటూ వారికి అర్థమయ్యే విధంగా సమాధానం చెబుతూ పరిష్కార దిశగా రైతులకు న్యాయం చేస్తున్నారు. ఇరువర్గాల రైతులు సమస్యలపై వచ్చినప్పుడు ఓపికగా అర్థగంట విని విచారించి న్యాయం చేస్తారు, లేకుంటే వినని పక్షంలో ప్రతి శుక్రవారం నోటీసు పంపి రికార్డు పరిశీలించి వారికి న్యాయం చేసే దిశగా పరిష్కారం చూపిస్తున్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

పుంగనూరు రూరల్, జూలై 8, ప్రభాతవార్త

స్థానిక రోటరీ క్లబ్ ఆవరణలో మంగళవారం క్లబ్ ఆఫ్ మదనపల్లె, పుంగనూరు లయన్స్ క్లబ్ లు సంయుక్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా మదనపల్లి కంటి ఆసుపత్రి వైస్ చైర్మన్ గౌతమ్ రెడ్డి,మదనపల్లి లయన్స్ జోన్ చైర్మన్ అప్పినపల్లి భాస్కర చారి, డిస్ట్రిక్ట్ హెల్త్ క్యాంప్ చైర్మన్ వరదారెడ్డి పాల్గొన్నారు. శిబిరంలో 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 37 మందిని కంటి ఆపరేషన్‌లకు ఎంపిక చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు కె.బాల సుబ్రహ్మణ్యం, కార్యదర్శి రఘుపతి, కోశాధికారి కేశవరెడ్డి, లయన్స్ డైరెక్టర్స్ త్రిమూర్తి రెడ్డి, మహేందర్ రెడ్డి, మెంబెర్ షిప్ చైర్మన్ అమరావతి సురేష్, మీడియా ఛైర్ పర్సన్ సతీష్ కుమార్ రాజు, లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఆశా డే

సదుం, జూలై 8 ప్రభాతవార్త

చెరుకువారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఘనంగా ఆశా డే నిర్వహించారు. డాక్టర్ చరణ్, డాక్టర్ గాయత్రిలు మాట్లాడుతూ ప్రతి నెల మొదటి మంగళవారం ఆశా డే నిర్వహించడం జరుగుతుందనీ చెప్పారు. ఆశా కార్యకర్తలు పని తీరు మెరుగుపరుచుకొనేలా వారికి ఆరోగ్య కార్యక్రమాల పై అవగాహన కల్పించారు. ప్రతి ఆశా కార్యకర్త గ్రామాలయందు తప్పక ప్రజలతో కలిసి వారి ఆరోగ్య వివరాలు తెలుసుకోవాలని, గర్భవతులను గుర్తించి వారిని నమోదు చేసుకోవాలని, వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి డాక్టర్ వద్ద సలహాలు ఇప్పించి సుఖప్రసవం కొరకు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షణ సిబ్బంది జానకి, నీలకంఠ, శిఖామణి, ఆరోగ్య కార్యక్తలు హేమలత, సరస్వతి, నాగరత్న, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ మన్నీషా, జాన్సకి, శివాని, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వైయస్సార్‌కు నివాళి

సదుం, జులై 8 ప్రభాతవార్త

రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి జయంతి మంగళవారం సదుంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండులోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వైఎస్ అభిమానులు ఆధ్వర్యంలో కేక్‌ని కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. జడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, జిల్లా వైసీపీ ఐటి వింగ్ అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, వైస్ ఎంపీపీ ధనంజయ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్, సర్పంచులు మల్లికార్జున్ నాయుడు,హనుమంత్ రెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు తిమ్మారెడ్డి, మాజీ వాలంటీర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ రెడ్డి, శంకరయ్య, మునిరాజా, శివారెడ్డి , చిన్న రమణ, కాలేశా, జివి రమణ, హెల్త్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను ఆషా వర్కర్లు విజయవంతం చేయాలి

తవణంపల్లె, జూలై 8 ప్రభాతవార్త: కంద్ర కార్మిక సంఘాలు, అనుబంధ సంఘాల ఐఖ్యవేదిక ఇచ్చిన భారత్ బంద్(దేశవ్యాప్త సమ్మె)లో ఆషా వర్కర్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆసంఘం జిల్లా అధ్యక్షురాలు టి.గంగ పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, అనుబంధ సంఘాల ఐఖ్యవేదిక ఈనెల 9న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈమేరకు డిమాండ్లుతో కూడిన వినతి పత్రాన్ని మండలంలోని ఆశా వర్కర్లుతో కలసి గంగ అధికారులకు అందజేశారు.ఈకార్యక్రమంలో మండలంలోని ఆశావర్కర్లు పాల్గొన్నారు.

రాజశేఖర్‌రెడ్డి సేవలు ఎన్నటికి జనం మరువరు

తొట్టంబేడు,జూలై 8 ప్రభాతవార్త మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి సామాజిక సేవల్ని, పార్టీ కార్యకర్తల్ని నాయకుల్ని కాపాడుకున్న సంఘటన ఎన్నటికి మరువరని ఉమ్మడి చిత్తూరుజిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవనాయుడు అన్నారు.మంగళవారం ఆయన మండల నాయకులతో కలసి దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కోగిల సుబ్రమణ్యం, మాజీ ఎంపిపి కోవి చంద్రయ్యనాయుడు, వైస్ ఎంపిపి గెరటూరెడ్డి,మణినాయుడు, మాజీబోర్డు సభ్యుడు భాస్కర్ ముదిరాజ్, శ్రీరాములురెడ్డి, వినాయక, చిట్టత్తూరు గిరి.అల్లయ్య, రాజ్ ప్రకాష్, మోహన్, ఉన్నం సునీల్‌నాయుడు, పూర్ణ, నరసింహులు, గంగయ్య, గురువారెడ్డి, వీరయ్య, సుబ్బరాయుడు, చింతారాజేంద్రయ్య, మురళి, భాస్కర్‌రెడ్డి, సుబ్రమణ్యం నాయుడు,వీరాస్వామి, పెంచలయ్య, బాబు,సుబ్రమణ్యంయాదవ్, సురేష్, రఘురామయ్య, దాము,శివ,అనంద్, మంగపతి, సురేష్ కాసరం రాఘవులు, భద్రయ్య, సాయి,శ్రీనివాసులు, సాయిబాబానాయుడుతదితరులు పాల్గొన్నారు.

వైకాపా నాయకులకు మహిళలంటే గౌరవం లేదు.

శ్రీకాళహస్తి,జూలై 8 ప్రభాతవార్త వైకాపా నాయకులకు మహిళలంటే గౌరవం లేదని చులకన భావం అని బొజ్జల రిషితారెడ్డి ధ్వజమెత్తారు. పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్‌రెడ్డి నుంచి ఆయన పార్టీలో గెలిచిన వారు కూడామహిళలకు సంబంధించి చేస్తున్న వ్యాఖ్యానాలు వారి నైజాన్ని తెలియజేస్తుందన్నారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ వైసిపీ మాజీ ఎంఎల్ఏ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఎంఎల్ఏ వేమింరెడ్డి ప్రశాంతి రెడ్డి పై చేసిన అవమానకర వ్యాఖ్యలు శోచనీయం అన్నారు. ఆ పార్టీ నాయకుడే తల్లిని,చెల్లిని అవమానకరంగా మాట్లాడుతుంటే ఆయన పార్టీ నాయకులు మేము మాత్రం ఏమి తక్కువ తిన్నామా? అంటూ ఎవరినంటే వారిని అవమానించటం దారుణమన్నారు.అసెంబ్లీ సాక్షిగా నారాభువనేశ్వరిని తిడుతుంటే తమాషా చూసిన జగన్ టీం అధికారం కొల్పోయినా తమ తీరు మార్చుకోలేదని రిషితా రెడ్డి ధ్వజమెత్తారు.కూటమి ప్రభుత్వంలో కకూడా విచ్చలవిడిగా మహిళల గురించి మాట్లాడుతుంటే చూస్తూ ఊరుకునేది లేదని రిషితారెడ్డి హెచ్చరించారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

ప్రజల మదిలో నిలచిన మహానేత వైఎస్సార్

చౌడేపల్లి, జూలై 8 ప్రభాతవార్త జనం మెచ్చిన నేతగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ కలకాలం నిలచిపోతాడని పలువురు నాయకులు కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖంరెడ్డి 76వ జయంతి సందర్భంగా స్థానిక బస్టాండులో గల ఆయన విగ్రహం వద్ద నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. వైకాపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నడింపల్లి దామోధర్‌రాజు, వైకాపా మండలాధ్య క్షుడు గౌడప్పగారి నాగభూషణరెడ్డి, ఎంపిపి గాజుల రామ్మూర్తి, ఉపాధ్యక్షులు నరసింహులుయాదవ్, సుధాకర్‌రెడ్డి, వైకాపా విద్యార్థి విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కళ్యాణ్‌భరత్, మండల కార్యదర్శి ఠాణాదార్ నాగరాజ, మాజీ మండలాధ్యక్షులు కూరపర్తి అంజిబాబు, రుక్మిణమ్మ, బోయకొండ మాజీ ఛేర్మన్ మిద్దింటి శంకరనారాయణ, తొండా శ్రీరాములు, హరీష్‌రాయల్, పవన్‌రాయల్, రవిచంద్రారెడ్డి, సర్పంచులు శ్రీరామ్ భరత్‌వరుణ్, ఓబుల్‌రెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగమ్మ సేవలో బెంగళూరు ఎమ్మెల్సీ రామోజీగౌడ

బోయకొండ(చౌడేపల్లి), జూలై 8 ప్రభాతవార్త

శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మను బెంగళూరు ఎమ్మెల్సీ రామోజీగౌడ తన కుటుంబ సభ్యులతో దర్శించుకొన్నారు. ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం వారిని ఆలయ మర్యాదలతో సత్కరించి, అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. రామోజీగౌడ, మంజులలు రూ.25వేలు, మదనపల్లి మాధవరెడ్డి, రాధారాణి రూ. 10వేలు ఆలయంలో జరుగుతున్న అన్నదాన వినియోగానికి విరాళంగా అందించారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి, పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు. ఆలయ అధికార, అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

చౌడేపల్లి, జూలై 8 ప్రభాతవార్త

ఎదురెదురుగా వస్తున్న రెండు స్కూటర్లు ఢీకొనగా ముగ్గురికి గాయాలైన సంఘటన మంగళవారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. చౌడేపల్లి–తిరుపతి ప్రధాన రహదారిలో ఆమినిగుంట పెట్రోల్‌బంకు సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు టూ వీర్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మండలంలోని పందిళ్ళపల్లి పంచాయతీ దేవరగుడిపల్లికి చెందిన అక్కులరెడ్డి(55), రమేష్(33), మాధవరెడ్డి(40) లకు గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని స్థానికులు చౌడేపల్లి పిహెచ్‌సికి తరలించారు. ఇక్కడ అందరి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో 108సేవల ద్వారా మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రాజకీయ లబ్ధికోసమే వైఎస్ జగన్ పర్యటన

బంగారుపాళ్యం, జులై 8 ప్రభాతవార్త:

మామిడి రైతులను పరామర్శించడానికి బంగారుపాళ్యంకు వస్తున్న మాజీ సిఎం వైఎస్ జగన్ పర్యటన కేవలం రాజకీయ లబ్ధికోసమే వుందని మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు ఎన్‌పి ధరణి, జనార్ధ

తిరుపతి డివిజన్

వైకాపా ఆర్‌టిఐ వింగ్ ప్రధాన కార్యధర్శిగా వేమూరు ప్రభాకర్‌రెడ్డి

తిరుపతిరూరల్, జూలై 8 ప్రభాతవార్త: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్‌టిఐ విభాగం తిరుపతి ప్రధాన కార్యధర్శిగా చిగురువాడకు చెందిన వేమూరు ప్రభాకర్‌రెడ్డి నియమితులయ్యారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా ఆర్‌టిఐ విభాగ కమిటీని నియమించిన విషయం తెల్సిందే. ఈ సందర్భంగా వైకాపా ఆర్‌టిఐ విభాగం ప్రధాన కార్యధర్శి వేమూరు ప్రభాకర్‌రెడ్డిమాట్లాడుతూపార్టీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి సారధ్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

తిరుపతిరూరల్లో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

తిరుపతిరూరల్, జూలై 8 ప్రభాతవార్త: డాక్టర్ వైయస్.రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి వేడుకలను మంగళవారం లింగేశ్వర్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్ విగ్రహానికి పూలమాల ఘనంగా నివాళ్ళు అర్పించారు. తిరుపతిరూరల్ మండల వైకాపా నాయకులు కార్యకర్తలు, ప్రజలతో కలసి పెద్దకేక్‌ను కటిచేసి పంచిపెట్టారు. అనంతరం అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో హర్షిత్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మూలం చంద్రమోహన్‌రెడ్డిలు మాట్లాడుతూ నిజాయితీకి, నిస్వార్థానికి నిలెత్తురూపం డాక్టర్ వైయస్ఆర్ అని పేర్కొన్నారు. తిరుపతిరూరల్ మండలంలో సాయినగర్, గాంధీపురం, కుంట్రపాకం. చిగురువాడ, రణధీరపురం తదితర గ్రామ పంచాయతీలలో వైయస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉప మండలాధ్యక్షుడు విడుదల మాధవరెడ్డి, లింగేశ్వర్‌నగర్ సర్పంచ్ ముసుకు కోటేశ్వరరావు, సర్పంచ్‌లు దామినేటి కేశవులు, మొక్కల భారతి, ప్రసాదరెడ్డి, జనార్ధన్‌యాదవ్, మన్నూరు శివ, చిన్నియాదవ్, ఓటేరు రాజ, శ్రీరాములు, అవిలాల లోకనాథరెడ్డి, సాయి రాయల్ పాల్గొన్నారు.

టిడ్కో ఛైర్మన్ అజయ్‌కుమార్‌కు సుమన్‌బాబు సత్కారం

తిరుపతి విద్య, జూలై 8ప్రభాతవార్త జనసేనపార్టీ కాన్పిక్‌మేనేజ్‌మెంట్ హెడ్, రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్‌ను తిరుపతి జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి సుమన్‌బాబు ఆత్మీయంగా సత్కరించారు. ఏడుకొండల వెంకన్న దర్శనానంతరం మంగళవారం ఉదయం ఆయనను మర్యాదపూర్వకంగా సుమన్‌బాబు కలిశారు. తిరుపతి నియోజకవర్గంలో పార్టీ గురించి, కార్యకర్తల సంక్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు. మర్యాదపూర్వకంగా కలిసి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. 32వవార్డు జనసేననాయకులు బాలాజీ, సాయిలోకేశ్ పాల్గొన్నారు.

నల్లారెడ్డి పేరున అనాథలకు అన్నదానం

తిరుపతి రవాణ, జూలై 8 ప్రభాతవార్త బిజెపి తిరుపతి నగర తొలి అధ్యక్షుడు,ఆ పార్టీ సీనియర్ నాయకుడు నల్లారెడ్డి పేరున మంగళవారం బిజెపి నాయకులు అనాథలకు, పేదలకు అన్నదానం చేశారు. తిరుపతిలో బిజెపి స్థాపనకు ,పార్టీ బలోపేతానికి ఆయన కృషిని కొనియాడారు.ఆయన 25వ వర్ధంతిన అనాథల ఆకలితీర్చడం ఆయన ఆశయమని బిజెపి నాయుకులుతెలిపారు. బిజెపి తిరుపతి జిల్లా నాయుకులు బి.చంద్రారెడ్డి, గుండాల గోపీనాథరెడ్డి, నరసింహారెడ్డి, సుబ్రమణ్యంయాదవ్, అన్నారాజశేఖర్‌రెడ్డి, నాగేంద్రశర్మ, కరుణ్, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి పాల్గొని నల్లారెడ్డి చిత్రపటంకు నివాళులర్పించారు

పిసిసి అధినేత్రి షర్మిలకు అండగా ఉందాం

తిరుపతి రవాణ,జూలై 8ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌పార్టీ బలోపేతం చేసి ప్రభుత్వం ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేసిన, ప్రజా నాయకుడు,ప్రజల ఆరాధ్యుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డిఅని కాంగ్రెస్ పార్టీ నేతలు కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన ప్రజలకు చేసిన సంక్షేమపథకాలు అమలు, సేవలను తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు,తిరుపతి పార్టీ అధ్యక్షుడు గౌడపేరచిట్టిబాబు, పిసిసి రాష్ట్రఉపాధ్యక్షుడు రాంభూపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు చిత్తూరు శివశంకర్, సుప్రజ, ఐరాల లోకేశ్, పివి రమేష్, గొడుగుచింత గోపి, కల్యాణ్, చిరంజీవి, శ్రీనివాసులు, ఖరీముల్లా, శివబాలాజీ పాల్గొన్నారు. మంగళవారం రాజశేఖర్‌రెడ్డి జయంతిన ఆర్డీఓ కార్యాలయం వద్ద రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఘనంగా వైయస్సార్ జయంతి

రేణిగుంట జూలై 8 ప్రభాతవార్త రేణిగుంట పట్టణంలో రేణిగుంట మండల పట్టణ వైసిపి శ్రేణులు వైయస్సార్ జయంతి వేడుకలు మంగళవారం స్థానిక వైఎస్ ఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా నేతలు కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రేణిగుంట మండల పట్టణ వైసిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు....

భారతీయ జనతా పార్టీ తెలంగాణ అధ్యక్షుడికి ఘన స్వాగతం

రేణిగుంట జులై 8 ప్రభాతవార్త రేణిగుంట విమానాశ్రయంలో తెలంగాణ రాష్ట్రం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నరపరాజు రామచంద్రరావుకు ఘనంగా స్వాగతం లభించింది. ఆయనకు స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్, టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, పెనుబాల చంద్రశేఖర్, బిజెపి అసెంబ్లీ కోకన్వీనర్ మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, డాక్టర్ నరేష్, బిజెపి రేణిగుంట మండల అధ్యక్షుడు ప్రేమ్ రెడ్డి, భాగిర్తి వెంకటేష్, నాగరాజు, గోవర్ధన్, గిరిధర్, సాయి, దట్టం బాలు, హరి, నాని తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు..

సుపరిపాలన అందించడం బాబుకే సాధ్యం....

రేణిగుంట జూలై 8 ప్రభాతవార్త రాష్ట్ర ప్రజలకు సుస్థిర, సుపరిపాలన అందించడం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికే సాధ్యమని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి అన్నారు. సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి రిషితా రెడ్డి రేణిగుంట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ప్రాంతం నుండి మంగళవారం ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం చేస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రమణ్యం రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, టిడిపి సీనియర్ నేతలు పుష్పనాదం, నవాబు, భాస్కర్ రెడ్డి, నెల్లూరు సుబ్రహ్మణ్యం, దేవళ్ళ రమణ, అంబి యాదవ్, టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై చర్యలు తప్పవు..

రేణిగుంట జూలై 8 ప్రభాతవార్త విద్యా సంస్థలకు వంద గజాల ప్రాంతంలో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని రేణిగుంట అర్బన్ ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు సూచనలతో అర్బన్ సీఐ జయచంద్ర నేతృత్వంలో అర్బన్ ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి తమ సిబ్బందితో మంగళవారం విద్యాసంస్థలకు దగ్గరలో ఉన్న దుకాణాలు, బంకులు, టీ స్టాల్ల పై ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ముఖ్యంగా గంజాయి అమ్మకాలపై చుట్టుపక్కల ప్రజల ద్వారా ఆరా తీశారు. ఈ దాడుల్లో లీగల్ టీం ఇన్స్పెక్టర్ ప్రసాద్, అర్బన్ పోలీసులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఆశాజ్యోతి వైయస్ రాజశేఖర్‌రెడ్డి

నింద్ర, జూలై 8 ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల ఆశా జ్యోతి అని నింద్ర యంపిపి దీపాజలంధర్‌రాజు తెలిపారు.సోమవారం మండల కేంద్రంలో వైయస్ ఆర్ 76వ జయింతి వేడుకలు నాయకులు, అబిమానులు,కార్యకర్తలు పెద్దఎత్తున జరిగింది. 300 మంది పేద ప్రజలకు అన్నదానం నిర్వహిం చినారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ వేణురాజు,వైకాపా రాష్ట్ర యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్,సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, కోఆప్షన్ మెంబరు అనిల్, నాయకులు శివలింగం, మునిక్రిష్ణారెడ్డి,మేరీజయరామ్,తోయజాక్షిరెడ్డి,మోహన్, శరవణ, వీరయ్య నాయుడు, సెల్వం, బాలాజీ, గోవిందమ్మ,రాము,ధర్మరెడ్డి, మురళీ,చార్లీ,అబ్రహాం,పాల్గొన్నారు.

భక్తులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలి

తిరుమల, జూలై 8ప్రభాతవార్తప్రతినిధి: వేంకటేశ్వర స్వా మి దర్శనార్థం భక్తులు తిరుమలకు వస్తున్నా రని, భక్తులకు ఎక్కడా అసౌకర్యం లేకుండా చూడాలని తిరుమల ట్రాఫిక్ సిఐ పి.హరిప్రసాద్ కోరారు. భక్తులు తిరుమలలో స్థానికంగా ఉన్న ఆలయాలు, పుణ్యతీర్థాలు, ఆధ్యాత్మిక స్థలాల సందర్శనకు వస్తుంటారని వారికి మర్యాదపూర్వకంగా సేవలందించాలని హితవు చేశారు. మంగళవారం తిరుమలలోని శిలాతోరణం ప్రాంతంలో ట్యాక్సీ డ్రైవర్లు, స్థానిక దుకాణాదారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. మర్యాదపూర్వకంగా, సేవాభావంతో సేవలందించాలన్నారు.

టీచింగ్ అసిస్టెంట్స్‌కు న్యాయం చేయండి

తిరుపతి విద్య జూలై 8 ప్రభాత వార్త ఎస్వీయూలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న టీచింగ్ అసిస్టెంట్స్ కు అన్యాయం చేయొద్దని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం వీసీ అప్పారావుకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అభివృద్ధిలో రెగ్యులర్ అధ్యాపకుల పాత్రతో సమానంగా టీచింగ్ అసిస్టెంట్ల పాత్ర ఉందన్నారు.రాష్ట్రంలో 2007 తర్వాత శాశ్వత అధ్యాపక నియామకాలు జరగలేదని,వర్సిటీలో అప్పటి నుంచి సుమారు 5 నుంచి 20ఏళ్లుగా తాత్కాలిక అధ్యాపకులు పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని వారిని తొలగిస్తే కుటుంబాలు రోడ్డుపాలు అవుతాయని ఆవేధన వ్యక్తం చేశారు.పలు కోర్సులలో అడ్మిషన్ల సంఖ్య తక్కువగా ఉన్నదనే నెపంతో ప్రస్తుతం పనిచేస్తున్న అధ్యాపకులను తొలగించాలనుకోవడం దారుణమన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం ఎస్వీయూ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, బీడీఎస్ అధ్యక్షలు యుగంధర్, పీడీఎస్ఈ జిల్లా సెక్రటెరీ లోకేష్, ఏపీ విద్యార్థి హక్కుల సంఘం కార్యదర్శి మునుస్వామి, విద్యార్థి నాయకులు మహేష్, పవన్,లిఖిత్, హేమ ఉన్నారు.

ప్రజా ప్రభుత్వంపై ప్రజలకువిశ్వాసం : ఎమ్మెల్యే నాని

తిరుపతిరూరల్, జూలై 8 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను సుఫరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను తిరుమలనగర్‌లో ఇంటింటికి పంచిపెట్టారు. ముందుగా రాజరాజేశ్వరి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసారు. ఉమ్మడి మంగళం పంచాయతీలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు ఈశ్వరయ్య, గోఫి తదితరులు పాల్గొన్నారు.

వైకాపా జిల్లా బిసి కమిటిలో జివికేకి స్థానం

శ్రీకాళహస్తి,జూలై 8 ప్రభాతవార్త ఉమ్మడి చిత్తూరుజిల్లా వైకాపా బిసి కార్యవర్గంలో శ్రీకాళహస్తికి చెందిన జి విజయకుమార్‌రెడ్డి యువకునికి అవకాశం కల్పించారు.ఈ సందర్భంగా వైకాపా పార్టీ కార్యాలయంలో విజయకుమార్‌రెడ్డిని వైకాపా నాయకులు సత్కరించారు.పార్టీకి,స్థానిక నాయకుడు మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డికి ముఖ్య అనుచరుడుగా వ్యవహరిస్తూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనే వారు. పార్టీకి జవాబుదారి తనంతో వ్యవహరించే జివికే సేవలను గుర్తించిన మధుసూధనరెడ్డి జిల్లా బిసి కార్యవర్గంలో జివికే రెడ్డికి అవకాశం కల్పించారు.ఈ సందర్భంగా ఆయన్ను సాధన మునస్వామి,బుల్లెట్ జయశ్యాం తదితరులు సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో షేక్ సిరాజ్, కామివెంకటేశ్వర్లు, రాజారెడ్డి, బషీర్,ఇలియాస్‌లు పాల్గొన్నారు.

నేటి సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

తిరుపతి హెల్త్, జూలై 08 ప్రభాతవార్త : రుయా ఆస్పత్రిలో మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం తిరుపతి రుయా ఆస్పత్రి సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టా మహేంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై జరుగుతున్న ఈ సార్వత్రిక సమ్మెలో యావత్తు కార్మిక వర్గం కదలి రావాలని అన్నారు. మోదీ కార్మికుల వ్యతిరేకంగా తీసుకుంటున్న నిర్ణయాలపై కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్మికులందరూ పోరాటాలకు సిద్ధంగా ఉండి ఏఐటీయూసీ ఎర్ర జెండా ఎప్పుడు పేదలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు,కాంట్రాక్ట్ వర్కర్స్ పాల్గొన్నారు.

బైక్ బోల్తా...వ్యక్తి మృతి

రామచంద్రాపురం, జూలై 8 ప్రభాతవార్త : బైకు అదుపు తప్పి ఒకరు మృతి చెందిన ఘటన రామచంద్రాపురం మండలంలో చోటు చేసుకుంది. వెదురుకుప్పం మండలం పచ్చికాపలం గ్రామానికి చెందిన సుబ్రమణ్యం ఆచారి (50) పచ్చికాఫలం నుంచి తిరుపతికి బైకుపై వస్తూ రామచంద్రాపురం మండలం, గంగిరెడ్డిపల్లి మలుపు వద్ద అదుపు తప్పి పడిపోయాడు. వాహనదారులు గుర్తించి 108 వాహనంలో తిరుపతి రుయా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోయాడు. పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

చంద్రగిరి, జూలై 8 ప్రభాతవార్త: స్థానిక టవర్ క్లాక్ వద్ద వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకుని వైసిపి మండల అధ్యక్షుడు కొటాల చంద్రశేఖర్ రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్‌కు ఘన నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ వంటి మహానాయకుడు మనముందు లేకపోవడం దురదృష్టకరమన్నారు. అనంతరం కేక్ కటిచేసి పార్టీ నాయకులకు తినిపించారు. అదేవిధంగా పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

రామచంద్రాపురం, జూలై 8 ప్రభాతవార్త : దివంగత నేత వైఎస్ఆర్ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త పనిచేయాలని మండల కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకులు కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇటు ఉపాధి - అటు ఆర్థిక స్వాలంబన దిశగా కూటమి

20,29 వార్డుల్లో పార్టీ నాయకుల పర్యటన

శ్రీకాళహస్తి,జూలై 8 ప్రభాతవార్త కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలో సాధించిన ప్రగతి, ప్రజలకు అందించిన పథకాలకు సంబంధించి ఇంటింటికి వెళ్ళి పార్టీ నాయకులు వివరిస్తున్నారు.మంగళవారం పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్‌నాయుడు సారధ్యంలో 20,29 వార్డుల్లో ' ప్రభుత్వం ప్రకటించిన ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు'కార్యక్రమాలను నిర్వహించారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు, నియోజకవర్గంలో శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సాధించిన, అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను వివరించారు. ఈ కార్యక్రమాల్లో విజయకుమార్‌నాయుడుతో పాటు క్లస్టర్ గాదిపాకుల గోపినాథ్,కంఠా రమేష్, రమేష్‌బాబు,ప్రతాప్, మీర్జా, సుమతి, గోపి, భాస్కర్‌గౌడ్, సురేష్, పోలూరు శ్రీనివాసులురెడ్డి,శివశేఖర్,రవీంద్రనాయుడు,వాసునాయుడు, అరుణ్, దేవారెడ్డి గుత్తా విజయ్‌కుమార్, కుమార్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైయస్ఆర్ 76వ జయంతి వేడుకలు:

శ్రీకాళహస్తి,జూలై 8 ప్రభాతవార్త శ్రీకాళహస్తిలోని వైయస్ఆర్ సర్కిల్ వద్ద మంగళవారం మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో వైయస్ఆర్ సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి నివాళులందించారు. తరువాత అన్నదానం జరిపారు. కేక్‌కట్ చేసి మైనారిటి నాయకుడు పఠాన్ ఫరీద్‌ఖాన్‌కు తినిపించారు .అన్నదానం జరిపారు. ఈ కార్యక్రమాల్లో ఉన్నం వాసుదేవనాయుడు, చంద్రయ్యనాయుడు,సిరాజ్‌బాషా,శివయాదవ్, పగడాల రాజు,సురేష్, కంఠా ఉదయ్‌కుమార్, గోరా,బాలిశెట్టి చంద్రశేఖర్, సాధన మునస్వామిరాయల్, బుల్లెట్‌జయశ్యామ్, కొల్లూరు హరినాథ్‌నాయుడు, మొగరాల గణేష్, పులిరామచంద్ర, ఆరిఫ్ సునీల్‌నాయుడు,విజయకుమార్‌నాయుడు సునీతసింగ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అన్నదానాలు జరిపారు. కాగా పట్టణంలో జివికె రెడ్డి, సిరాజ్‌బాషాలు ప్రత్యేకంగా అన్నదానాలు జరిపారు.

గ్రామాల అభివృద్ధి బొజ్జల కుటుంబంతోనే సాధ్యం

శ్రీకాళహస్తిరూరల్, జూలై 8 ప్రభాతవార్త శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధి ఒక్క బొజ్జల కుటుంబంతోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ నాయకులు వివరించారు. మంగళవారం మండలంలోని గంగల పూడి, ఎర్రమరెడ్డిపల్లి, పాతగుంట గ్రామాల్లో ఆ గ్రామాల నాయకుడు హరి సారధ్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాల్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో కృష్ణయాదవ్‌తో పాటు చెలికం పాపిరెడ్డి, కామేష్ యాదవ్,తాటిపర్తి రవీంద్రనాథ్‌రెడ్డి సుబ్రమణ్యం నాయుడు, జగన్నాధనాయుడు, పుల్లూరు కృష్ణారెడ్డి, చరణ్, రమేష్‌నాయుడు, సుదర్శనం రెడ్డి, శివప్రసాద్, హరిరాయల్, రవి రాయల్, సుబ్బరాయల్,పవన్‌రాయల్,వెంకటకృష్ణయ్య,వెంకటరెడ్డి,సుధాయాదవ్,వెంకటకృష్ణయాదవ్,గున్నయ్య,కృష్ణంరెడ్డి పాల్గొన్నారు .

బిజెపి అధ్యక్షునికి ఘనస్వాగతం

శ్రీకాళహస్తి, జూలై 8 ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్ర భారతీయజనతా పార్టీ అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు తిరుపతి జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగ ఆయనకు రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్‌కుమార్ వారి సహాచరులు ఘనస్వాగతం పలికారు. రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రామచంద్రరావు తిరుమలేశుని దర్శనార్థం వచ్చారు. వారికి ఘనస్వాగతం పలికి శ్రీకాళహస్తీశ్వరుని తీర్థ ప్రసాదాలు అందించారు.శ్రీకాళహస్తిలో ప్రసిద్ధి చెందిన కలంకారి కళాఖండం దుశ్శాలువతో సత్కరించారు.కోలా ఆనంద్‌తో పాటు జిల్లా కార్యదర్శి మేళాగారం సుబ్రమణ్యం రెడ్డితదితరులున్నారు.

ఆదర్శ పాఠశాల విద్యార్థులకు విద్యాసామగ్రి

తొట్టంబేడు,జూలై 8 ప్రభాతవార్త తొట్టంబేడు మండలంలో ఆదర్శ పాఠశాలగా ఎంపికైన తంగేళ్ళ పాళెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం గుడ్లూరు కార్తీక్,కాంబ్లీలు విద్యాసామగ్రిని అందించారు.ఈ కార్యక్రమాలకు సర్పంచ్ ఎస్ చెంచుకృష్ణమనాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాలలో శ్రద్ధతో విద్యార్థులు చదువుకుంటూ పాఠశాలకు మంచి పేరు తెస్తున్నారన్నారు.అంతేకాక ఉపాధ్యాయులతో తల్లిదండ్రులు సహకరించటంతో పాఠశాలకు మంచిపేరు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సింగిల్‌విండో చైర్మెన్ గుడ్లూరు మోహన్‌నాయుడు మండల విద్యాశాఖాధికారులు సిహెచ్ఎం భారతి, డి.భాస్కర్,పాఠశాల విద్యాకమిటి అధ్యక్షులు అరుణలచే విద్యాసామగ్రిని విద్యార్థులకు అందించారు.దాతలు కార్తీక్, కాంబ్లీలతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.మురళీకృష్ణ, ఉపాధ్యాయులు సుధాకర్, చిట్టిబాబు, శకుంతల, మునిరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడు తహశీల్దార్‌ను సత్కరించిన నాయకులు

తొట్టంబేడు,జూలై 8 ప్రభాతవార్త తొట్టంబేడు మండల తహశీల్దార్,డెప్యూటి తహశీల్దార్లను మంగళవారం మండల నాయకులు సత్కరించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ పి.భారతి, డెప్యూటీ తహశీల్దార్ జీవన్‌కుమార్‌లను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఉమ్మడి చిత్తూరుజిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవనాయుడు మండల అధ్యక్షుడు కొగిల సుబ్రమణ్యం మర్యాదపూర్వకంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు విన్నపం చేస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విచ్చల విడిగా ఇసుక అక్రమరవాణ జరుగుతుందని ఫిర్యాదు చేసారు. అంతేకాక ఎక్కడ మట్టి కనబడితే అక్కడ తిష్టవేసి తరలించుకుంటున్నారని ఇది సమాజానికి చాలా చెడ్డ అని పిర్యాదు చేసారు. వనరులను కాపాడుకోకుంటే మంచినీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉందని వారు తహశీల్దార్‌కు విన్నవించారు.ఈ కార్యక్రమాల్లో మండల వైకాపా నాయకులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) OF CHITTOOR
I.P.No.06 of 2025

Between
K.Khaleefa ....Petitioner
And:
P.Kesavulu & 14 others ....Respondents

NOTICE TO THE RESPONDENTS No.1 to 15

To:
R-1)P.Kesavulu,S/o P.Lakshmaiah,Pachipalapalli Village, Damalacheruvu Post,Pakala Mandal,Tirupati Dist.
R-2)K.Chandrasekhar Naidu,S/o Mommepalli Krishnaiah, Kommepalli Village,Damalacheruvu Post, Pakala Mandal, Tirupati District.
R-3)P.Bharathi,W/o P.Parasi Reddy, Talapalli Village, Mogarala Post, Pakala Mandal, Tirupati District.
R-4)M.Suresh Reddy,S/o M.Rama chandra Reddy, Ramanaiahgaripalli Village,Mogarala Post, Pakala Mandal, Tirupati District.
R-5)A.Srinivasulu, S/o A.Siddaiah, Pullavandlapalli Village,Padiputla bailu Post,Pakala Mandal, Tirupati Dist.
R-6) K.Ram

గూడూరు డివిజన్

వైభవంగా శ్రీసీతారామ కల్యాణ మహోత్సవం

కోట, జులై 8 ప్రభాతవార్త : మండలం ఊనుగుంట పాలెం గ్రామంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం శ్రీసీతారాముల శాంతి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వాకాడు మండలం బాలిరెడ్డిపాలెం గ్రామంలో శ్రీపట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీసీతారామ ధార్మిక సేవాసంస్థ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు రామిరెడ్డి వెంకటరామిరెడ్డి, హైమావతమ్మ, మధుకిరణ్‌రెడ్డి, లావణ్య కుటుంబ సభ్యుల ఆర్థిక సౌజన్యం, గ్రామస్థుల సహకారంతో కల్యాణ మహోత్సవాన్ని జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దివ్య అనంతచార్యులు జరిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఆర్ ఉత్తమ్ హోటల్ అధినేత కొడవలూరు ధనంజయరెడ్డి పాల్గొన్నారు. సునీల్‌కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో నిలిచిన నేత వైఎస్సార్:ఎమ్మెల్సీ

గూడూరు, జూలై 8 ప్రభాతవార్త: దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఎమ్మెల్సీ మేరిగ మురళి వెల్లడించారు. వైయస్సార్ జయంతి సందర్భంగా గూడూరు పట్టణంలోని సాధుపేట శాంతినగర్ వద్ద ఉన్న వైయస్ విగ్రహానికి ఎమ్మెల్సీ మేరిగ మురళి, నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్రంలోనే గుర్తింపు పొందిన నల్లప్పరెడ్డి కుటుంబంలోని ప్రసన్న కుమార్‌రెడ్డి నివాసంపై దాడి చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చేవూరు విజయ మోహన్ రెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయ్‌కుమార్‌రెడ్డి, సుబ్బారావు, వాయు గండ్ల నాగరాజు, సుభాన్ లు పాల్గొన్నారు.

అబద్ధపు ప్రచారాలను, ప్రజలకు వివరించాలి

వెంకటగిరి, జూలై 9 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వ అబద్ధపు ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరిలోని ఆయన నివాస గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా టిడిపి వారు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నట్లు తెలిపారు. క్యూఆర్ కోడ్ ద్వారా అందరికీ కూటమి ప్రభుత్వ అబద్ధపు ప్రచారాన్ని వివరించాలని తెలిపారు. మాజీ మంత్రి ప్రసన్న కుమార్‌రెడ్డి ఇంటిపై దాడి హేయమైన చర్య అని తెలిపారు. వెంకటగిరిలో ఆక్రమణలకు అక్రమాలకు మెనూ కార్డు చందంగా రేట్లు పెట్టి వసూళ్ల దందాకు పాల్పడుతున్నారని నేదురుమల్లి విమర్శించారు. చైర్పర్సన్ నక్క భానుప్రియ, వైస్‌చైర్మన్ బాలయ్య కౌన్సిలర్లులు పాల్గొన్నారు.

మరుపురాని మహానేత వైఎస్ఆర్ : పాదర్తి

ఓజిలి, జూలై 8 ప్రభాతవార్త: పేద బడుగు బలహీన వర్గాల పట్ల అపారమైన ప్రేమ చూపే పావన మూర్తి, రాజకీయ నాయకునిగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మరపురాని మహానేత దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని వైసీపీ ఓజిలి మండల అధ్యక్షుడు పాదర్తి హరినాద్‌రెడ్డి అన్నారు. వైయస్ జయంతి సందర్భంగా మంగళవారం వైయస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీపీ గడ్డం అరుణ రెడ్డి, వైస్ ఎంపీపీ లెక్కల ప్రసాద్ నాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు దేశిరెడ్డి మధుసూదన్ రెడ్డి, దామోదర్ రాజు, వెంకట సుబ్బరాజు, పిండుకూరు మధురెడ్డి, ప్రభాకర్ రాజు మహేందర్‌రెడ్డి, నారాయణరెడ్డి, యల్ల సురేష్ రెడ్డి, ముమ్మడి రామయ్య, షేక్ అబూబకర్, ఎద్దు పెంచలయ్య, అరవ భూమి రాజారెడ్డి, షేక్. ఖాదర్ భాష, కాటంరెడ్డి వేణురెడ్డి, జయరామిరెడ్డి, సుబ్బనాయుడు, సురేంద్ర రెడ్డి, మురుగేష్, శ్రీనివాసులు తిరుపాలు, శ్రీహరి పరంగి ప్రసాద్, జడ్డా చంద్రయ్య, రామయ్య, సురేందర్ రెడ్డి, కాకాణి రవి, కొక్కులు రవి, తదితరులు పాల్గొన్నారు.

వైయస్ ప్రజల హృదయాల్లో చిరంజీవి

వెంకటగిరి, జూలై 9 ప్రభాతవార్త : మాజీ సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి భౌతికంగా లేకపోయినా రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరంజీవిగా ఉన్నారని వైసీపీ వెంకటగిరి నియోజకవర్గం రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. వెంకటగిరిలోని నేదురుమల్లి నివాస గృహంలో వైయస్సార్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ నక్క భానుప్రియ, వైసిపి నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాలయ్య, వైసిపి జిల్లా మాజీ కార్యదర్శి హరికృష్ణ, కౌన్సిలర్లు కళ్యాణి, నారాయణ, సుబ్బారావు, మండల కన్వీనర్లు ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, నాయకుడు దశరథ రామిరెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుండె వ్యాధి బాధితురాలకు ఆర్థిక సాయం

చిల్లకూరు, జూలై 8 ప్రభాతవార్త : మండలం గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న రేణుక వైద్య ఖర్చులకోసం రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులు నాయుడు దాత్రత్వంతో 15 వేల రూపాయలను ట్రస్ట్ సభ్యులు ప్రజేంద్రరెడ్డి, భాస్కర్‌ల ద్వారా మంగళవారం రేణుక తల్లి సుజాతకు అందజేశారు. ఎంతోమంది నిరుపేదలకు విద్యా, వైద్యం అందిస్తున్న ఆయన వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించినట్లు ట్రస్ట్ సభ్యుడు ప్రజేంద్రరెడ్డి తెలియజేశారు.

మహా నేత వైఎస్ఆర్

గూడూరు, జూలై 8 ప్రభాతవార్త : పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పంటా శ్రీనివాసులురెడ్డి పూలమాల వేసి, అనంతరం కేక్‌కట్ చేసి అందరికీ అందించారు. బ్రహ్మయ్య, వేమయ్య, సుబ్బరామరాజులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

సూళ్లూరుపేట, జులై 8 ప్రభాతవార్త : దివంగత నేత, మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి వేడుకలను మంగళ వారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు, వినాయక గుడి సెంటర్లో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు వైసీపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మున్సిపల్ చైర్పర్సన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నివాళి అర్పించారు. ఎంపిపి అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండు వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు జెట్టి వేణుయాదవ్, మీజూరు రామకృష్ణారెడ్డి, వి.కృపాకర్‌రెడ్డి, గండవరం సురేష్‌రెడ్డి, ఆబాక రమేష్‌రెడ్డి, బద్దెపూడి మోహన్‌రెడ్డి, చెన్నారెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, దేవేంద్రరెడ్డి, తుపాకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వాకాడులో వైయస్సార్‌కి ఘన నివాళులు

వాకాడు, జూలై 8 ప్రభాతవార్త: దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారము వైయస్సార్ విగ్రహానికి పూల మాలు వేసి వైఎస్ఆర్ వాకాడు మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్ శేఖర్‌రెడ్డి, కొడవలూరు దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతుల పాలిట దేవుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకాడు ఉప సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు రౌతు రామకృష్ణ, సర్పంచ్ సిద్ధారెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుధాకర్ నాయుడు, మాజీ ఏఎంసి డైరెక్టర్ వాకాటి జనార్దన్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, హిమకుమార్‌రెడ్డి, పెంచల్‌రెడ్డి, గూడూరు సుధాకర్‌రెడ్డి, పెళ్లూరు కోటేశ్వర్‌రెడ్డి, బండెల వెంకటయ్య, సుమంత్, వాకాటి. రవికుమార్‌లు పాల్గొన్నారు.

టీడీపీతోనే అభివృద్ధి సంక్షేమం : ఎమ్మెల్యే

గూడూరు, జూలై 8 ప్రభాతవార్త : మండల పరిధిలోని రామలింగాపురం, సంతదాసుపల్లి గ్రామాల్లో గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ సూపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు గజ మాలతో స్వాగతం పలికారు. అనంతరం రామలింగ పురం గ్రామంలో అభివృద్ధి, సంక్షేమంపై గ్రామస్తులకు వివరించారు. రామలింగా పురం గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులతో 6 లక్షల రూపాయలతో నిర్మించిన సి.సి రోడ్ ప్రారంభం, 9లక్షల రూపాయలతో నిర్మించిన స్కూల్ ప్రహరీ గోడను ప్రారంభించారు. అదేవిధంగా ఎమ్మెల్యేగా నేను కూడా కొన్ని కుటుంబాలను దత్తత తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటేశ్వర రాజు, నెలబల్లి భాస్కర్ రెడ్డి, మట్టం శ్రావణిరెడ్డి, లక్కు కృష్ణరెడ్డి, నీలం రంగారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మల్లికార్జున్ నాయుడు, శంకర్ నాయుడు, చిన్న వై.ఎస్.ఆర్, ఎగిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్‌లో శిక్షణ కార్యక్రమం

వాకాడు, జూలై 8 ప్రభాతవార్త : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఒక్కరోజు శిక్షణా కార్యక్రమంకు మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు, ఇంజనీరింగ్ సహాయకులు, ఏఎన్ఎంలు హాజరయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమానికి సంబం ధించిన ట్రైనింగ్‌ను నెల్లిపూడి పంచాయతీ కార్యదర్శి ఎం.మల్లికార్జున, కల్లూరు డిజిటల్ సహాయకులు డి.సునీల్‌కుమార్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, తహశీల్దార్ రామయ్య, సిడిపిఓ, డిప్యూటీ ఎంపీడీవో ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్‌కి శంకుస్థాపన

చిల్లకూరు, జూలై 8 ప్రభాతవార్త : మండలం మండల పరిధిలోని కడివేడు గ్రామ సమీపంలో నూతనంగా 132/33 కె.వివిద్యుత్ సబ్ స్టేషన్ 1632 లక్షలతో మంగళవారం గూడూరు శాసనసభ్యులు సునీల్ కుమార్ శంకుస్థాపన చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని వారు తెలిపారు. ఈ సబ్ స్టేషన్ వల్ల గూడూరు చిల్లకూరు కోట మండలాలకు నిరంతరాయం నాణ్యమైన విద్యుత్ అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎం.భాగ్యరాజులు, కె.వి నరేందర్‌రెడ్డి, ఎం.రవి,పి.బాల రామ్మూర్తి డిఈలు ప్రసాదు, శేషాద్రి తహశీల్దారు శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, నాయకులు ఉచ్చూరు వెంకటేశ్వరరెడ్డి, యదనపర్తి భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, ఎంఎల్‌టి ప్రసాదు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం : ఎమ్మెల్యే

వెంకటగిరి, జూలై 8 ప్రభాతవార్త : గత వైసిపి ప్రభుత్వం లో అభివృద్ధి శూన్యమని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణం నాలుగో వార్డు సాలె కాలనీలో ఎమ్మెల్యే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అన్నిటిని ప్రభుత్వం నెరవేర్చినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకట రామిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు, నాయకులు శ్రీనివాసులు, నరసింహులు, రవి, ఆర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

పెళ్లకూరు, జూలై 8 ప్రభాతవార్త : మండలంలోని తల్వాయిపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని మంగళవారం సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ ప్రారంభించారు. మండల లో నిర్వహిస్తున్న సుపరిపాలన ముందడుగులో భాగంగా తాల్వాయిపాడుకు విచ్చేసిన ఎమ్మెల్యే నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. మన ప్రభుత్వ స్కూల్లో చదివిన పురిని నిఖిల శ్రీ పదవ తరగతిలో 575 మార్కులతో ఉత్తీర్ణత సాధించి విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్కూలు యాజమాన్యంతో పాటు వేలూరు మురళి కృష్ణారెడ్డి సంచి కృష్ణయ్య గూడూరు సుధీర్ రెడ్డి పేరం రమేష్ నాయుడు ఎద్దుల నరేందర్ రెడ్డి అవధానం సుధీర్, కన్నలి వాసు, మండల అధికారులు ఎంపీడీవో ప్రమీల రాణి ఎమ్మార్వోహరికృష్ణ ఎంఈఓ శంకరయ్య పాల్గొన్నారు.

స్విమ్స్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

ఓజిలి, జూలై 8 ప్రభాతవార్త : టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో మంగళవారం ఓజిలి మండలం పెదపరియ పిహెచ్ సి, తొట్టంబేడు మండలం తొట్టంబేడు పిహెచ్‌సిలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పెదపరియ వైద్యాధికారి డాక్టర్ జి.శివ వినీష, తొట్టంబేడు వైద్యాధికారులు డాక్టర్ లహరిణి, డాక్టర్ శివపూజ, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చైతన్య భాను, డాక్టర్ హరిత, సిహెచ్ఓ బి.చలపతి, ఏఎన్ఎం నాగలక్ష్మి, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సీఎం వైఎస్ సేవల మరువలేనివి : కార్తీక రెడ్డి

బాలాయపల్లి, జూలై 8 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెల్దుర్తి కార్తిక రెడ్డి తెలిపారు. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా బోనాలపల్లి గాని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్వీట్లను పంపిణీ చేశారు. వైసీపీ నేతలు గోపాల్ యాదవ్, గుర్రం రామ్మూర్తి, శంకరయ్య, వెంకటేశ్వర్లు, వేమూరు వెంకట రమణారెడ్డి, గుర్రంరామ్మూర్తిలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కూటమీ ప్రభుత్వ లక్ష్యం

పెళ్లకూరు, జూలై 8 ప్రభాతవార్త: మండలంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ పర్యటించారు. మండలంలోని తాల్వాయి పాడు,పెన్నేపల్లి,కానూరు, శిరసంబేడు గ్రామాలలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమాన్ని ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ఎటువంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కారం చేస్తానని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడతానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పెళ్లకూరు మండలం అధికారులు, ప్రజా ప్రతినిధులు టిడిపి మండల అధ్యక్షులు సంచిక్షయ్య, రమేష్ నాయుడు,వేలూరు మురళీ కృష్ణారెడ్డి మల్లు ప్రసాదు చైతన్య కృష్ణారెడ్డి, ఏలూరు రమేష్ రెడ్డి, రాకేష్ రెడ్డి, ఎద్దుల నరేందర్ రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కన్నాలి వాసు పోలయ్య గుంటుపూడి రమణయ్య కాండ్రమణయ్య గోపి, ఉచ్చురు ప్రసాద్ రెడ్డి వెంకటేశ్వర్లురాజు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పేద ప్రజల హృదయాల్లో వైఎస్ చిరస్మరణీయుడు

కోట, జులై 8 ప్రభాతవార్త : పేద ప్రజల హృదయాల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారని కోట మండల వైసీపీ అధ్యక్షుడు పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి పాదర్తి రాధా కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం కోట క్రాస్‌రోడ్డు, నెల్లూరుపల్లి కొత్తపాలెం, ఊనుగుంటపాలెం గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. కోట క్రాస్‌రోడ్డులో వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి సంపత్ కుమార్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు ఉప్పల ప్రసాద్‌గౌడ్, చిల్లకూరు సాయి ప్రసాద్‌రెడ్డి, పాముల సురేంద్ర తదితరులు నివాళి అర్పించారు. ఊనుగుంటపాలెం గ్రామంలో కోటారెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్, నాగూర్ యాదవ్ పాల్గొన్నారు. నెల్లూరుపల్లి కొత్తపాలెంలో నేదురుమల్లి హరిశ్చంద్రారెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

అర్జీలను గడువులోపు పరిష్కరించండి : కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, జూలై 8 ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీ ఓపెన్‌కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా రెవెన్యూ, డివిజన్, అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, మండల తదితర అధికారులతో వర్చువల్‌గా పీజీఆర్ఎస్ అర్జీలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ ఫలాలు పేదలకు అందుతున్నాయా లేదా అనే విషయాలపై సంబంధిత అధికారులతో చర్చించి ఆరా తీశారు. అర్హులైన ప్రతిపేదవాడికి, వారి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, డెప్యూటీ స్పెషల్ కలెక్టర్ రోజ్‌మాండ్, డీఆర్‌డీఏపీడీ శోభన్‌బాబు, డ్వామా పీడీ శ్రీనివాసరావు, డీఎం అండ్‌హెచ్ఓ బాలకృష్ణ నాయక్, సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి విక్రమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయశాఖ అధికారి ప్రసాద్, సివిల్ సప్లై అధికారి రాజు, ఎంప్లాయి మెంట్ అధికారి రమణ, ఎక్సైజ్‌శాఖ అధికారి సురేంద్ర, పశుసంవతర్థక శాఖ అధికారి డాక్టర్ ప్రసాద్,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతోనే అధిక దిగుబడులు

తిరుపతి(పాపానాయుడుపేట),జూలై 8ప్రభాతవార్త: ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ ఆధారిత పంటలు పండిస్తున్న రైతులు ప్రకృతి వ్యవసాయం సాగించాలని, దీనిద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు, సేంద్రీయ ఎరువుల డీలర్లు కోరారు. కెవికె రాస్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు, శ్రీకాళహస్తి వ్యవసాయ సంచాలకుడు రమేశ్‌రెడ్డి, జిల్లా పథక మేనేజర్ ఎ.షణ్ముగం మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరైతు తమకున్న కొంత భూమిలో అయినా సేంద్రీయ పంటలు సాగుచేసి పంటలు పండిస్తే ఎంతో పౌష్టికాహారాన్ని తినే అవకాశం ఉంటుందన్నారు. పురుగులు తెగుళ్ళ నివారణకు బ్రహ్మాస్త్రం,అగ్నిఅస్త్రం,పుల్లటిమజ్జిగ వంటి వాటిని స్ప్రేచేయాలన్నారు. ఈ సమావేశంలో మద్రాస్ ఫర్టిలైజర్స్ పరిధిలోని తిరుపతి జిల్లాలోని ఎరువుల డీలర్లు, సంస్థ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు బంగారు బాట వేసేలా సమావేశాలు : కలెక్టర్

చిత్తూరు, జులై 8 ప్రభాతవార్త: విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకునేలా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 నిర్వహించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా గురువారం నిర్వహించనున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 నిర్వహణ ముందస్తు ఏర్పాట్లపై కలెక్టర్ సుమిత్‌కుమార్ మంగళవారం మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, తహసిల్దార్లు, ఎంఇఓలు, స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా స్థాయి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం జిల్లాలోని ప్రతి ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెట్ టీచర్ మీటింగ్ 2.0 నిర్వహించడం జరుగుతుందని, అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారన్నారు. ఎంపిడిఓలు, తహసిల్దార్లు, పోలీసుశాఖ నుండి ఒక అధికారి, మున్సిపల్ కమీషనర్లు, జిల్లా స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు ఒకొక్క పాఠశాలలో కార్యక్రమానికి హాజరు కావాలన్నారు.

పరిశీలించి అనుమతులు మంజూరు : కలెక్టర్

చిత్తూరు, జులై 8 ప్రభాతవార్త: ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన కార్యక్రమం కింద అందిన దరఖాస్తులను సత్వరం పరిశీలించి అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంకు హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటైతే యువతకు ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందని, పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సింగిల్‌విండో ద్వారా అనుమతులు మంజూరు చేయాలన్నారు. అలాగే యువత ఉపాధి కల్పనకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం సి.సూరిబాబు, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్స్ శ్రీనివాసరావు, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ వైవికె సుబ్బారావు, ఫుడ్ ప్రాసెసిస్ అసోసియేషన్ ప్రతినిధి కె.గోవర్ధన్ బాబీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీకి పునాది వేసింది వైఎస్ఆర్ : రాజేష్